సాక్షి తిరుపతి

శుక్రవారం । 10 । మే । 2024



పోలీసుల ద్వంద్వ వైఖరి

రేణిగుంటలో పోలీసులు ద్వంద్వ వైఖరి అవలంభించారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని సీజ్ చేశారు. - 8లో



కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. - 8లో



పిడుగుపాటుకు ఆవు మృతి

పిడుగుపాటుకు ఆవు మృతిచెందిన ఘటన గురువారం సాయంత్రం చిన్నగొట్టిగల్లు మండలంలో చోటు చేసుకుంది. - 8లో

న్యూస్‌రీల్

నేడు పుత్తూరుకు సీఎం వైఎస్ జగన్ రాక



పుత్తూరు:సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం పుత్తూరుకు రానున్నారు. పట్టణంలో నిర్వహిస్తున్న 'మేమంతా సిద్ధం' సభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు సీఎం హెలీక్యాప్టర్‌లో స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో హెలీప్యాడ్‌కు చేరుకుంటా రు.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కాపువీధి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చేరుకుని ప్రసంగించనున్నారు. 3 గంటలకు పుత్తూరు హెలీప్యాడ్ నుంచి వైఎస్సార్ కడప జిల్లాకు బయలుదేరనున్నారు..గురువారం తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ సభాస్థలిని పరిశీలించారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(అలిపిరి): తపాల శాఖలో తపాలా బీమా ఏజెంట్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని.. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తపాలా సీనియన్ సూపరింటెండెంట్ జేఎస్ వసంత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తులను తిరుపతిలోని కార్యాలయంలో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటలలోపు అందించాలన్నారు. ఈనెల 22వ తేదీన దరఖాస్తుల పరిశీలన, అనంతరం ఎంపికై న వారిని తలాపా బీమా ఏజెంట్లుగా నియమించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఏజెంట్లకు ఆకర్షణీయమైన ఇన్‌సెంటీవ్స్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

48 గంటల్లో ప్రచారానికి తెర

తిరుపతి అర్బన్: మరో 48 గంటల్లో ప్రచారానికి తెరపడనుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌తో కలిసి కలెక్టరేట్‌లో ఆర్వోలు, ఏఆర్వోలు, సెక్టార్ అధికారులు, బీఎల్వోలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉందని చెప్పారు. శనివారం సాయంత్రం 5 గంటల్లోపు ప్రచారం నిలుపుదల చేయాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ 46 రూట్ మొబైల్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు ఉంటుందని తెలిపారు. వెంకటగిరి ఆర్వో, జేసీ ధ్యానచంద్ర, తిరుపతి ఆర్వో అదితి సింగ్, ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అదనపు ఎస్పీ వెంకట్రావు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల కోడ్

తిరుపతి అర్బన్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రాజకీయ ప్రకటనలకు సంబంధించి 31,261 మందివి తొలగించామన్నారు. అలాగే కోడ్ ఉల్లంఘించిన 12 మంది కాంట్రాక్టర్ ఉద్యోగులను విధుల నుంచి తొలగించినట్టు వెల్లడించారు. 12 మంది శాశ్వత ఉద్యోగుల పైన చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న నగదు రూ.161.73 లక్షలుగా ఉందన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

తిరుపతి అర్బన్:సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహించినట్టు తెలిపారు. ఆ మేరకు ఫెసిలిటేషన్ సెంటర్లలో ఉద్యోగులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్టు వెల్లడించారు.

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



బ్యాలెట్ సామగ్రిని పరిశీలిస్తున్న కేంద్ర ఎన్నికల అధికారి ఉజ్వల్‌కుమార్ ఘోష్

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13న జరగనున్న పోలింగ్ ఏర్పాట్లను కేంద్ర ఎన్నికల అధికారి ఉజ్వల్‌కుమార్‌ఘోష్ పరిశీలించారు. గురువారం స్కిట్ కళాశాలకు చేరుకున్న ఆయన 12వ తేదీన ఆయా బూత్‌లకు ఈవీఎంలను ఎలా తరలిస్తున్నారో ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని ఓటర్ల జాబితాను పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ఇప్పటికే స్కిట్ కళాశాలలోని స్ట్రాంగ్‌రూమ్‌లో ఈవీఎంలను ఏర్పాటు చేశామన్నారు. 12వ తేదీన వాటిని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 80 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను గుర్తించినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు.



తిరుపతిలో జరిగిన సభకు విచ్చేసిన అశేష జనవాహిని(ఇన్‌సెట్) మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, మేయర్ శిరీష, డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ

అభివృద్ధే మా అభిమతం!

కనీవిని ఎరుగని రీతిలో తిరుపతి అభివృద్ధి

- టీటీడీ ఉద్యోగులకు ఇంటిపట్టాలు, వేతనాల పెంపు చారిత్రకం
- నగరంలో 2.8 లక్షల మందికి జగనన్న సంక్షేమం
- 70 ఏళ్లలో జరగని అభివృద్ధిని రెండేళ్లలోనే చేసి చూపించాం
- ఓర్వలేకే కూటమి కపట నాటకం
- బహిరంగ సభలో వైఎస్సార్‌సీపీ నేతల ధ్వజం

'ఆధ్యాత్మిక నగర అభివృద్ధే మా ధ్యేయం. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం. 70 ఏళ్లలో జరగని అభివృద్ధిని రెండేళ్లలోనే చేసి చూపించాం. సీఎం జగనన్న సహకారంతో నగరంలోని 2.8 లక్షల మందికి సంక్షేమ పథకాలు అందించాం. టీటీడీ ఉద్యోగులు 7,500 మందికి ఇంటిపట్టాలు ఇప్పించాం. 17 వేల మంది ఉద్యోగులకు వేతనాలు పెంచాం. ప్రజల ఆమోదంతో సైకిల్ కూడా తిరగని వీధులను సువిశాలంగా తీర్చిదిద్దాం. 21 మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తిచేశాం. రామసేతు వంతెన నిర్మాణంతో ట్రాఫిక్‌ను అదుపులో పెట్టగలిగాం. గ్రామదేవత గంగమ్మ ఆలయ అభివృద్ధికి పెద్దపీత వేశాం. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించాం. ఇప్పుడొచ్చిన నాన్‌లోకల్ కేటుగాళ్లతో యుద్ధం చేస్తున్నాం. కపట కూటమి బూటకాన్ని ప్రజల్లో ఎండగడుతాం' అని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ధ్వజమెత్తారు.

తిరుపతి సిటీ: గతంలో ఎన్నడూ జరిగని అభివృద్ధిని తిరుపతి ప్రజలు చూశారని, మరింత అభివృద్ధి కోసం అభినయ్‌కి ప్రజలు అండగా నిలబడాలని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం తిరుపతి గ్రూప్ థియేటర్ వద్ద జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తిరుపతిలో నాలుగుకాళ్ల మండపం వద్ద ఇరుకు స్థలంలో కూటమి నాయకులు చంద్రబాబు, పవన్ సభ ఏర్పాటు చేసి తిరుపతిలో దొంగలు పడ్డారంటూ పురుష పదజాలంతో ప్రసంగించిన తీరు అభ్యంతరకంగా ఉందన్నారు. బాబు, పవన్ అనే దొంగలతో పాటు గోడ దూకిన దొంగ ఆరణిని పట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి

ఈ ఐదేళ్లలో తిరుపతి నగరం రూపురేఖలు మారాయని ఎమ్మెల్యే భూమన తెలిపారు. టీటీడీ ఉద్యోగులకు 7,500 మందికి ఇంటిపట్టాలు ఇవ్వడంతోపాటు 17వేల మంది ఉద్యోగులకు రూ.5 వేల నుంచి రూ.20 వేలకు జీతం పెంచామని గుర్తుచేశారు. తిరుపతిలో 2.8 లక్షల మందికి జగనన్న సంక్షేమ పథకాలు అందించినట్టు తెలిపారు. తిరుమలలో ధార్మిక వ్యక్తులకు ఏ ఒక్క సమస్య జరగకుండా అండగా ఉన్నామని చెప్పారు. ప్రతి ఏడాదీ లక్షా 50 వేల మందికి వైకుంఠ ద్వార దర్శనం కల్పించామన్నారు. కరోనా సమయంలో తనకు, కుమారుడు అభినయ్‌కి నాలుగు మార్లు కరోనా సోకినా ప్రజలకు అండగా నిలిచామన్నారు. కరోనాతో మరణించిన 120 మంది అనాథలకు తన చేతులతో దహనసంస్కారాలు చేశానని గుర్తుచేశారు. తనపై కూటమి అభ్యర్థులు చేసే ఏ సవాళ్లకైనా తాను సిద్ధమని స్పష్టం చేశారు. తిరుపతిలో దశాబ్దాలుగా రాజకీయంలో ఉన్నానని, ఏ ఒక్కరికీ తమ కుటుంబం వల్ల నష్టం జరిగినా, చిన్న అన్యాయం జరిగినా ఏ శిక్షకైనా సిద్ధమన్నారు. ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు వస్తే సంక్షేమం పూర్తిగా ఆగిపోతుందన్నారు. ప్రజాద్రోహి పవన్ కళ్యాణ్ నిలబెట్టిన ఆరణికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. సభలో మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.

సంస్కారం ఉందా పవనూ?

తిరుపతిలో ఆకు రౌడీలంటూ సంబోధించిన పవన్‌కు సంస్కారం లేదని ఎమ్మెల్యే భమన ధ్వజమెత్తారు. ప్రజాసమస్యల కోసం, పెత్తందారలకు వ్యతిరేకంగా, అధికధరలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాలు, ఉద్యమాలు చేసి జైలుకెళ్లి వచ్చామని తెలిపారు. తిరుపతిలో ప్రధాన వీధుల పేర్లు రాసిచ్చినా చదవలేని వ్యక్తి ఆరణి శ్రీనివాసులన్నారు. ఆధ్మాత్మిక నగరం అనే పేరు మాట్లాడడానికే తడబడే ఆరణి తమ నిజాయితీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. చిత్తూరు నుంచి వీధి రౌడీలను నగరానికి తీసుకొచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే భయపడే ప్రసక్తే లేదన్నారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి వారిని ఎంతో మందిని చూశానని చెప్పారు.



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్‌రెడ్డి

అభివృద్ధికే ఓటేయండి

తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ మాట్లాడుతూ తిరుపతిని గతంలో ఎంతో మంది కొమ్ములు తిరిగిన నాయకులు పాలించారని, కనీసం ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. డిప్యూటీ మేయర్‌గా కేవలం రెండు ఏళ్లలో నగరం రూపురేఖలు మార్చానన్నారు. ప్రజలు అభివృద్ధి వైపు నిలుస్తారా... అరాచకం వైపు నిలుస్తారో ఆలోచించుకోవాలన్నారు. అభివృద్ధి కావాలంటే తనను ఆశీర్వదించాలన్నారు. కూటమి నాయకులు తనపై కక్ష పెంచుకుని అసత్యప్రచారాలు, కుట్రలు, కుతంత్రాలు, రౌడీయిజం చేస్తున్నారని మండిపడ్డారు. తనను గెలిపిస్తే తిరుపతిని దేశంలోనే నం.1 సిటీగా తీర్చిదిద్దుతానని చెప్పారు.

తిరుపతిలో రూ.9,680 కోట్ల సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి గురుమూర్తి

వైఎస్సార్‌సీపీ తిరుపతి ఎంపీ అభ్యర్థి ఎం.గురుమూర్తి మాట్లాడుతూ అభినయ్ అభివృద్ధికి ప్రత్యర్థికి మధ్య ఐఫోన్ 15కు, నోకియా1110కు ఉన్న తేడా ఉందన్నారు. దేశ ఆధ్యాత్మిక రాజధాని అభివృద్ధి జరగాలన్నా, క్రైమ్ ఫ్రీసిటీగా గుర్తింపు పొందాలన్నా ఎమ్మెల్యే అభ్యర్థిగా అభినయ్‌ని, ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపించాలన్నారు. సీఎం జగనన్న సహకారంతో తిరుపతిలో రూ.9,680కోట్ల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించినట్టు తెలిపారు. 22వేల మందికి ఇంటి స్థలాలు, 36 వేల మందికి ఉద్యోగాలు, 742 కి.మీ రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.

జగన్‌తోనే సంక్షేమం సాధ్యం

- 14 ఏళ్ల చంద్రబాబు పరిపాలనలో లీడర్ల జేబులు నిండేవి
- జగనన్న పాలనలో పేదల జేబులు నిండుతున్నాయ్
- ఏర్పేడు సభలో రాజ్యసభ్యుడు ఆర్.కృష్ణయ్య వెల్లడి



ఏర్పేడులో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, పక్కన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: 'రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మాకు కావాలి.. జగన్ లాంటి సీఎం మాకు కావాలి'అని పక్క రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఏర్పేడు ఆర్టీసీ బస్టాండు కూడలిలో గురువారం రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు బీసీ సంఘం నాయకులతో కలిసి ప్రసంగించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఇటీవల తాను తమిళనాడు, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో పర్యటించానని, అక్కడ ఏపీలో అమలవుతున్న పథకాలు ఇక్కడ లేవని, ఆ పథకాలు పేదల జీవితాలను మారుస్తాయని, తమకు కూడా జగన్ లాంటి ముఖ్యమంత్రి కావాలని అక్కడి ప్రజలు తమ మనోగతాన్ని తనతో పంచుకున్నారని వివరించారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను బీసీలు పాలిస్తున్నా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఒడిశాలో తాను పర్యటించినప్పుడు రోడ్డు పక్కన చిన్న దుకాణాల్లో బడికి వెళ్లాల్సిన చిన్న పిల్లలు వెట్టిచాకిరీ చేస్తూ కనిపించారని, ఆ దృశ్యాలు తనను బాధించాయని చెప్పారు. మన రాష్ట్రంలో బడి ఈడు పిల్లలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దయవల్ల అలాంటి పరిస్థితి లేదన్నారు. స్కూళ్లు మారడమే కాకుండా ఇంగ్లిష్ మీడియం, డిజిటల్ బోధన, అమ్మఒడి పేరుతో తల్లుల ఖాతాల్లో ఏటా రూ.15వేలు వేసి ఆదుకుంటున్నట్టు వెల్లడించారు.

పేదలను పట్టించుకోని బాబు

14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు పాలనలో పేదల సంక్షేమం కోసం ఏ నాడూ ఆలోచించలేదని, ఆయన ధనికుల జేబులు నింపి పేద ప్రజలను గాలికొదిలేశారని కృష్ణయ్య మండిపడ్డారు. అయితే జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదప్రజల జేబులు నిండాయని, వారి జీవితాలు వికశించాయన్నారు. బీజేపీ కూడా పెత్తందార్లు, కార్పొరేటర్లకు కొమ్ముకాస్తోందని ధ్వజమెత్తారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు ఉందని, ఆయన పేదల సంక్షేమం కోసం సొంతంగా అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నారని కొనియాడారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తిరుపతి ఎంపీగా మద్దిల గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర గొర్రెల పెంపకం సంఘం అధ్యక్షుడు గన్నేరు ప్రకాష్‌యాదవ్, మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులుయాదవ్, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్ యాదవ్, సర్పంచ్ శివయ్య పాల్గొన్నారు.

సూపర్ సిక్స్..ఎగ్గొట్టడం ఫిక్స్

బాబు మాయలో పడొద్దు

- అబద్ధాల మేనిఫెస్టో నమ్మొద్దు
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం) : 'ఎన్నికల సమయంలో ఎనేన్నో హామీలు ఇవ్వడం.. గెలిచాక వాటిని విస్మరించడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య. ఇప్పుడు ఆయన ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ కూడా ఇలాంటిదే. బాబు మాయమాటలు నమ్మి, ఆయన మాయలో పడొద్దు' అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన గురువారం వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిలువునా ముంచాడన్నారు. రైతులు, డ్వాక్రా రుణాలు మాఫీ చేయలేదని గుర్తుచేశారు. తన తల్లి రాజ్యలక్ష్మి 2005 వెంకటగిరిని మున్సిపాలిటీ చేశారని, అదేవిధంగా 2006లో వెంకటగిరి ప్రజల దాహార్తికి సమ్మర్‌స్టోరేజ్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.

పదేళ్లలో కురుగొండ్ల ఏమి చేశారు?

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ 2014 నుంచి 2019 వరకు ప్రజలకు ఏం చేశారో చెప్పాలని రామ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి నేతన్న నేస్తం కింద ఏటా రూ.24 వేలను సీఎం జగనన్న ఇచ్చారని గుర్తు చేశారు. సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జింకా విజయలక్ష్మి పాల్గొన్నారు.

పచ్చపత్రిక అసత్యపు ప్రచారం

పచ్చపత్రిక తన అనుయాయులను అందలమెక్కించేందుకు విలువలు, విశ్వసనీయతను పక్కనబెట్టి కట్టు కథలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని రామ్‌కుమార్‌రెడ్డి విరుచుకుపడ్డారు. రమణారెడ్డి, అనీల్ పార్టీ మారుతున్నారన్ని ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. వారు టీడీపీ కండువాలు కప్పుకున్నట్లు ఆధారాలు ఉంటే చూపించాలన్నారు. అదేవిధంగా జెడ్పీటీసీ ప్రశాంతి అని రాశారని, నియోజకవర్గంలో జెడ్పీటీసీ ప్రశాంతి ఎవరో చూపించాలని నిలదీశారు. వెంకటగిరి, రాపూరు ఏఎంసీ చైర్మన్లు అని రాశారని, వారి పదవీ కాలం ముగిసి ఆరు నెలలు అయ్యిందన్నారు.

ఎన్నికల ఏర్పాట్లపై దిశానిర్దేశం



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికలకు 72 గంటలు సమయం ఉన్న నేపథ్యంలో సిబ్బంది అన్ని చర్యలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం రాత్రి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుపతి కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తోపాటు ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా తీసుకున్న చర్యలను వెల్లడించారు. డీఆర్వో పెంచలకిషోర్, అదనపు ఎస్పీ వెంకట్రావు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

25 నుంచి దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వర పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి పలు రెగ్యులర్ కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈమేరకు ఈనెల 25 నుంచి కళాశాలలో దరఖాస్తులను జారీచేస్తారు. పూర్తిచేసిన దరఖాస్తులను జూన్ 12వ తేదీ వరకు స్వీకరిస్తారు. ఎస్వీ సంగీత, నృత్య కళావాలలో గాత్రం, వయోలిన్, వీణ, ఫ్లూట్, నాదస్వరం, భరతనాట్యం, హరికథ, మృదంగం, డోలు, ఘటం విభాగాల్లో ఫుల్‌టైం విశారద డిప్లొమా, ప్రవీణ్ అడ్వాన్స్ డిప్లొమా కోర్సులు ఉన్నాయి. ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాలలో ఫుల్ టైమ్ సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు ఉన్నాయి. ఇతర ప్రాంతాల విద్యార్థులకు హాస్టల్ వసతి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు కళావాలలో రూ.50 చెల్లించి దరఖాస్తు పొందవచ్చు. వివరాలకు 0877–2264597, 7330811173, 9848374408, 9440793205లలో సంప్రదించాలని కళాశాల యాజమాన్యం సూచించింది.


పార్ట్‌టైమ్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎస్వీ సంగీత, నృత్య కళాశాలలో 2024–25 ఏడాదికి సంబంధించి సాయంత్రం పార్ట్‌టైమ్ సర్టిఫికెట్, డిప్లొమా, కళాప్రవేశిక కోర్సుల ప్రవేశానికి ఈనెల 25 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల వరకు పార్ట్‌టైమ్ కోర్సులలో గాత్రం, భక్తి సంగీతం, వీణ, వయోలిన్, వేణువు, మృదంగం, ఘటం, భరతనాట్యం, కూచిపూడి నృత్యం విభాగాల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కళాశాలలో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ కోర్సు నాలుగేళ్లు, రెండేళ్ల డిప్లొమా కోర్సు ఉన్నాయని పేర్కొన్నారు. టీటీడీ నిర్వహించే రెండేళ్ల ఫౌండేషన్ కోర్సు కళాప్రవేశిక ఉందని తెలిపారు. రూ.50 చెల్లించి కళాశాల కార్యాలయం పనివేళల్లో దరఖాస్తు పొందవచ్చని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులు మే 25వ తేదీ నుంచి అన్ని జిరాక్స్ కాపీలతో కలిపి జూన్ 12వ తేదీలోపు సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు పైనున్న నంబర్లు లేదా టీటీడీ వెబ్ సైట్ www.-tirumala.orgలో సంప్రదించాలని కోరారు.

పిడుగు పాటుకు పాడి ఆవు మృతి

భాకరాపేట : పిడుగు పాటుకు పాడి ఆవు మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం చిన్నగొట్టిగల్లు మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని చట్టేవారిపాళెం పంచాయతీకి చెందిన సుబ్రమణ్యం మేతకు పోయిన తన ఆవులను తీసుకొచ్చి ఇంటి ఆవరణలో చింత చెట్టు వద్ద కట్టేశాడు. అయితే చింతచెట్టుపై పిడుగు పడడంతో రూ.70 వేల విలువ చేసే ఆవు అక్కడికక్కడే మృతిచెందింది. సంఘటనా స్థలాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూప సందర్శించి, కుటుంబానికి ధైర్యం చెప్పారు.

పారదర్శకతే ముద్దు..
జన్మభూమి కమిటీలొద్దు



- జన్మభూమి కమిటీల పేరెత్తితే వణికిపోతున్న జనం
- సచివాలయ, వలంటీర్ల వ్యవస్థకే ప్రజల మద్దతు

తిరుపతి అర్బన్ : ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత బడుగుబలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వాలు పనిచేయాల్సి ఉంటుంది. ఆ మేరకు సంక్షేమ ఫలాలు చేరవేయడం నేతల బాధ్యత. అయితే చంద్రబాబు అవేవీ అమలు చేయలేదు. తన హయాంలో జన్మభూమి కమిటీల పేరులో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వకుండా కులమతాలను రెచ్చిగొట్టారు. నిజమైన అర్హులకు మొండిచేయి చూపారు. తనమన తారతమ్యాలు, లంచాలతో ప్రజలను వేధించారని విరుచుకుపడుతున్నారు. చంద్రబాబుకు అవకాశం ఇస్తే మళ్లీ పాత రోజులు తప్పవని ఆందోళన చెందుతున్నారు.

జన్మభూమి కమిటీల అరాచకాలు

- తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం చిల్లకూరుకి చెందిన జడపల్లి శ్రీనివాసులు గతంలో ఇంటిపట్టా కోసం జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వీడు మనోడు కాదు.. మనకు ఓటు వేయలేదంటూ పట్టాను మంజూరు చేయకుండా 2014–19 వరకు కాలయాపన చేశారు. ఆ తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత ఇంటిపట్టాను తీసుకోవడమే కాకుండా ఇంటిని ఎంచక్కా నిర్మించుకున్నారు.
- శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీలో ఉన్నవారంతా ధనవంతులు అంటూ జన్మభూమి కమిటీల సమయంలో అప్పటి మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఒక్కరికీ ఇంటి పట్టా ఇప్పించలేదు. ఆ కాలనీలో ఆయనకు ఓట్లు రాలేదనే కక్షతో.. విర్రవీగారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 950 మందికి జగనన్న కాలనీలలో ఇంటిపట్టాలు ఇవ్వడంతోపాటు ఇండ్లు మంజూరు చేశారు.
- వెంకటగిరి టీచర్స్ కాలనీ ధనవంతుల కాలనీ అంటూ అప్పట్లో జన్మభూమి కమిటీ అటువైపు కన్నెత్తి చూడలేదు. వైఎస్సార్‌సీపీ వచ్చిన తర్వాతే వారందరికీ మంచి చేశారు.
- చంద్రగిరిలో ధనవంతుల కాలనీలంటూ పలుచోట్ల పేదలకు ఇంటిపట్టాలు ఇవ్వకుండా ఎగ్గొట్టారు. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇంటిపట్టాలు మంజూరు చేశారు.
- సత్యవేడు, సూళ్లూరుపేట ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో 80శాతం మంది బడుగుబలహీన వర్గాల వారు ఉంటున్నారు. అయితే ఎవరికీ ఇంటిపట్టాలతోపాటు సంక్షేమ పథకాలు అందలేదు. సీఎం జగనన్న పుణ్యమా అని అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించారు.

మేము ఎస్టీలం..జన్మభూమి కమిటీలతో శూన్యం



మేము ఎస్టీలం.. చంద్రబాబు పాలనలో ఏర్పాటు చేసిన జన్మభూమి కమిటీలతో ఒక్క ఎస్టీకి ప్రయోజనం కలగలేదు. ధనవంతులకే సాయం చేశారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో మా ఎస్టీ కాలనీల దిశ తిరిగింది. అర్హతే ప్రామాణికంగా పదుల సంఖ్యలో సంక్షేమ ఫలాలు అందుకుంటున్నారు. పేదలకు ఇంటిపట్టాలు ఇవ్వడంతోపాటు ఇండ్లు నిర్మించి ఇచ్చారు. రాజకీయలతో సంబంధం లేకుండా అందరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం చేస్తున్నారు.

–చందమామల కోటయ్య, ఎస్టీ కాలనీ, శ్రీకాళహస్తి

అర్హతే ప్రామాణికం



అర్హతే ప్రామాణికంగా సీఎం జగనన్న పాలన అందించారు. పార్టీలు, మతాలు, కులాలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందించారు. అందుకే ఆయన ఇప్పుడు మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే ఓటేయండని ధైర్యంగా అడుగుతున్నారు. జన్మభూమి కమిటీల ద్వారా ఒక్కటంటే ఒక్క మంచి పనిచేపట్టలేదు. సిగ్గలేకుండా చంద్రబాబు జన్మభూమి కమిటీల పేరు చెప్పడం విడ్డూరంగా ఉంది.

–జయరామయ్య, సాలిపేట, శ్రీకాళహస్తి టౌన్

జన్మభూమి కమిటీలొస్తే ఇక అంతే



దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పారదర్శకంగా పరిపాలన సాగించలేదనుకుంటున్నా. ఎందుకంటే కులం, మతం, పార్టీ, వర్గం, ప్రాంతం చూడకుండా కేవలం అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది విశేష సేవలందించారు. మరోసారి జన్మభూమి కమిటీలు వస్తే పేదలకు తీవ్రమైన నష్టం కలుగుతుంది. మళ్లీ ధనంతులకే పథకాలు అందుతాయి.

–గడ్డం గురవయ్య, వాకాడు

మళ్లీ ఎన్నికల నాటకాలు



టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు చేసింది శూన్యం. ఏ ఒక్కరికీ న్యాయం జరగలేదు. కేవలం టీడీపీ నేతలు, వారి కార్యకర్తలకే మేలు చేశారు. సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చంద్రబాబునాయుడు పాలనలో చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్క పథకం అయినా లేదు. మళ్లీ ఎన్నికల నాటకాలు ఆడుతున్నారు. ఆయన్ని ఎవ్వరూ నమ్మరు.

– బాబునాయుడు, బీరవరం, బాలాయపల్లి మండలం

నిలువుదోపిడీ



జన్మభూమి కమిటీలతో పేదలు నిలువు దోపిడీకి గురయ్యారు. లంచాలు ఇస్తేనే పనులు చేసేవారు. అదీ వారి అనుచరులు, పార్టీల కార్యకర్తలకే సేవలందించేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఒక్క పైసా లేకుండా అన్ని పనులు చేస్తున్నారు. ఇలాంటి పాలనే మళ్లీ రావాలని కోరుకుంటున్నా. చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో అంతా బూటకం. ఆయన హామీలిస్తే అమలు చేయరు అంతే..!

–శరత్‌గౌడ్, సూళ్లూరుపేట టౌన్

అభినయ్‌కే ఆటో కార్మికుల మద్దతు



డీవీఎస్ చక్రవర్తిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరిన ఆటో కార్మికులు

తిరుపతి కల్చరల్: సీఎం జగనన్న ప్రభుత్వంలోనే ఆటో కార్మికులకు న్యాయం జరుగుతోందని, వారికి అండగా ప్రతి ఏటా రూ.10 వేలు ఆయా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారని వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత డీవీఎస్. చక్రవర్తిరెడ్డి తెలిపారు. న్యూ బాలాజీ కాలనీలో గురువారం 250 మంది ఆటో కార్మికులు చక్రవర్తిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికి చక్రవర్తిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నగరంలోని ఆటో కార్మికులమంతా తిరుపతి ఎమ్మెల్యేగా భూమన అభినయ్‌ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతినబూనారు. జగనన్నకు కార్మికులంతా అండగా నిలిచి గెలిపించాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని వారు తీర్మానించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమని, జగనన్న ముఖ్యమంత్రి అయితేనే రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చక్రవర్తిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

రేణిగుంటలో పోలీసుల ద్వంద్వవైఖరి!



రేణిగుంటలోని వైఎస్సార్ సీపీ కార్యాలయానికి వైట్‌పెయింట్ కొట్టి సీజ్ చేసిన అధికారులు



టీడీపీ కార్యాలయాన్ని మాత్రం అలాగే వదిలేసిన పోలీసులు

రేణిగుంట: రేణిగుంట పోలీసులు ద్వంద్వనీతిని అవలంభించడం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. పోలింగ్ కేంద్రానికి దగ్గర్లో ఉందంటూ పట్టణంలోని ఫ్లైఓవర్ వంతెన కింద ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయానికి గురువారం రేణిగుంట పోలీసులు, ఎన్నికల అధికారులు చేరుకున్నారు. బాలికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రానికి 50 మీటర్ల కంటే తక్కువ దూరంలో ఉందని ఫిర్యాదులొచ్చాయంటూ లోపల కూర్చున్న వారందరిని దౌర్జన్యంగా బయటకు నెట్టేసి కార్యాలయం గోడకు వైట్ పెయింట్ కొట్టి, తలుపులు మూసి సీల్ వేసి కార్యాలయాన్ని సీజ్ చేశారు. ఎన్నికల సామగ్రిని కూడా లోపలే పెట్టి సీల్ వేశారు.

అక్కడ వర్తించవా?

అయితే రేణిగుంట బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల మధ్యలో అతి చేరువలో టీడీపీ కార్యాలయం ఉంది. కార్యాలయ గోడలకు పసుపు రంగు కొట్టి.. ఆ గోడల మీద టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి ఫొటోతో కూడిన బ్యానర్లను కూడా అలాగే వదిలేసి ఎన్నికల కోడ్ నిబంధనలేవీ తమకు పట్టనట్లు వ్యవహరించారు. దీనిపై వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం దుర్మార్గమని పలువురు మండిపడుతున్నారు.

వైఎస్సార్‌సీపీలో 40 కుటుంబాలు చేరిక



వెంకటగిరి : నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన రాపూరు టీడీపీ కుటుంబాలు

వెంకటగిరిరూరల్ : వెంకటగిరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోంది. రాపూరు మండలంలోని తెగచర్ల, ఆకలివలస గ్రామాలకు చెందిన 40 టీడీపీ కుటుంబాలు వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గిలక శ్రీను, మల్లయ్య, బుజ్జయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కాంగ్రెస్ పార్టీ నాయకులు



నారాయణవనం: ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్‌తో రాజేంద్రరెడ్డి, రుద్రయ్య

నారాయణవనం: మాజీ మంత్రి చెంగారెడ్డి ముఖ్య అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేంద్రరెడ్డి, రుద్రయ్య వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

దౌర్జన్యాలకు చంద్రబాబు కుట్ర



దొరబాబు, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు

తిరుపతి లీగల్: సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం, తిరుపతి జిల్లాలోని కొన్ని కీలక నియోజకవర్గాల్లో ఎలాగైనా గెలవాలనే దూరాలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడడానికి కుట్రపన్నారని, వెంటనే అదనంగా కేంద్ర బలగాలను మోహరింపజేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్టు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు మునిబాల సుబ్రమణ్యం (దొరబా బు) తెలిపారు. తిరుపతిలో జనసేన పార్టీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి తాను ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన సంఘవిద్రోహ శక్తులద్వారా పోలింగ్ బూతులను స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు తిరుపతి రిటర్నింగ్ అధికారిణికి ఫిర్యా దు చేసినట్టు తెలిపారు. ఇప్పటికే డబ్బులు పంచుతూ జనసేన నేతలు పట్టుబడినట్టు గుర్తుచే శారు.

దొంగల హల్‌చల్

తలుపులు పగులగొట్టి ఇంట్లో దొంగతనం

శ్రీకాళహస్తి: పట్టణంలోని స్కిట్ కళాశాల సమీపంలోని చర్చి వీధిలో ఉన్న రెండు ఇళ్లలో దొంగలు పడ్డారు. షేక్ మహ్మద్ ఇక్బాల్ ఇంట్లో 150 గ్రాముల వెండి, రూ.50వేల నగదు దోచుకెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగులగొట్టి మూడు బెడ్ రూమ్‌లలోని బీరువాలు పగులగొట్టి దొంగతనం చేసినట్టు బాధితులు తెలిపారు. అంతే కాకుండా జీవన్ అనే ఓ ప్రైవేటు ఉద్యోగి ఇంట్లో సెలవులకు ఊరికి వెళ్లడంతో 3 గ్రాముల బంగారు, రూ.5వేల నగదు, వెండి మొలతాడు అపహరించారు. నాగరాజు అనే రైతు ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించారు. అయితే వారు కేకలు వేయడంతో పరారయ్యారు. ఈ మేరకు బాధితులు 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు రంగంలోకి దిగారు. దొంగలను త్వరలో పట్టుకుంటామన్నారు.

కృష్ణయ్యను హతమార్చేందుకు కుట్ర

ఏర్పేడు: బీసీ నేత, రాజ్య సభ్యుడు ఆర్.కృష్ణయ్యను హతమార్చేందుకు టీడీపీ నాయకులు కుట్ర చేయడం దుర్మార్గమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్.కృష్ణయ్యపై రాళ్లదాడి అనంతరం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఏర్పేడు సభలో ఆర్.కృష్ణయ్యపై రాయితో దాడి చేయడం పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. మగతనం ఉంటే తమను నేరుగా ఎదుర్కోవాలని, దొంగచాటుగా దాడి చేయడం తగదన్నారు. ఇలాంటి దాడులు చేసే సంస్కృతి శ్రీకాళహస్తిలో కొనసాగనివ్వనన్నారు. ఇదే ఏర్పేడులో 16 మందిని పొట్టనపెట్టుకున్నారని, మళ్లీ చంపాలని కుట్ర చేసి రాళ్లదాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. దాడిచేసిన నిందితులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 16 నుంచి 24వ తేదీ వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం 6.30 నుంచి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీగోవిందరాజ స్వామి సన్నిధి, శ్రీపార్థసారథి స్వామి సన్నిధి, శ్రీఆండాళ్ అమ్మవారు, శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీపుండరీకవల్లి ఆలయ ప్రాంగణం, గోడలు, పై కప్పు, పూజా సామగ్రి వంటి అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణ చేశారు. తర్వాత భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈఓ మునిక్రిష్ణారెడ్డి, సూపరింటెండెంట్ నారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, అర్చక బృందం పాల్గొన్నారు.

గంగమ్మ హుండీ ఆదాయం రూ.12.24 లక్షలు

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలోని అమ్మవారి హుండీ లెక్కింపు ద్వారా రూ.12,24,006 ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ ఎం.మమత తెలిపారు. ఈ మేరకు గురువారం అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, పోలీసు సిబ్బంది పర్యవేక్షణలో అమ్మవారి హుండీ లెక్కింపు చేపట్టారు.

క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధికి కృషి



సదస్సుకు హాజరైన అతిథులు, ప్రొఫెసర్లు, సైంటిస్టులు

తిరుపతి సిటీ: పారిశ్రామిక రంగంలో క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఎస్వీయూ రిజిస్ట్రార్ మహ్మద్ హుస్సేన్ అభిప్రాయపడ్డారు. గురువారం ఎస్వీయూ భౌతిక శాస్త్ర విభాగంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో క్వాంటమ్ టెక్నాలజీలో శాస్త్రీయ పరిశోధన–అభివృద్ధి అనే అంశంపై జరిగిన జాతీయ వర్క్‌షాపునకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ, పారిశ్రామిక రంగంలో ఈ టెక్నాలజీ భవిష్యత్తు తరాల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. జాతీయ వర్క్ షాపులో ఐఐటీ చెన్నై, ఐఐటీ తిరుపతి, ఐజర్, సీఎంఎఫ్‌టీ పూణేలకు చెందిన జాతీయ స్థాయి ప్రొఫెసర్లు, సైంటిస్టులు, ఎస్వీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, డీన్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ విజయభాస్కర్ రావు, ప్రొఫెసర్ రాజగోపాల్ రెడ్డి, సదస్సు కోఆర్డినేటర్ డాక్టర్ హేమలత, రుద్రమదేవి పాల్గొన్నారు.